శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## రెవెన్యూ సమస్యలు తగ్గుముఖం పట్టడం సంతోషకరం



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త** గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తగ్గుముఖం పట్టడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం టీపీ గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై గ్రామాల వారీగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, అధికారుల సమక్షంలో సమస్యల పరిష్కారంపై చర్చించారు. అనంతరం రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖల అదికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడా పెండింగ్లో లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో మండల కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తే రెవెన్యూ సమస్యలపై అర్జీలు అధిక సంఖ్యలో వచ్చేవని, ప్రస్తుతం తగ్గుముఖం పట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులు సత్ఫలితాలనిచ్చాయని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం పట్ల ప్రజలు పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూకు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న అసైన్‌మెంట్ నోషనల్ ఖాతాలు చుక్కల భూములు, రీసర్వే, వన్‌బి సమస్యలు పరిష్కారంపై ప్రధానంగా దృష్టి సారించానలి అధికారులకు సూచించారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు పూర్తి చేశామని, ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే గుర్తించాలని చెప్పారు. జలజీవన్ మిషన్ పనులు టెండర్లు ఖరారు చేసి మొదలు పెట్టాలన్నారు. ఒక డ్రైవ్ ఏర్పాటు చేసి వన్ బి సమస్యలను పరిష్కరించి వెబ్ ల్యాండ్-2 లో నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నరుకూరు-తోటపల్లి గూడూరు ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.3.75 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామాలకు సంబంధించి అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడా పనుల్లో జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ శేషమ్మ, ఎంపీఈఓ హేమలత, తహశీల్దార్ లావణ్య, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్యక సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**సంగం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, డిపిఒ సుష్మితరెడ్డి కోరారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో ప్రారంభంఅయిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సర్వేని పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతు ఈకార్యక్రమంలో భాగంగా గ్రామంలో 15 రోజులు పూర్తి స్దాయిలో ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికి వైద్య పరిక్షలు నిర్వహించి తరువాత క్యాంపు నిర్వహించి వారికి అవసరమైన వైద్యం అందించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజలందరు ఈసేవలను ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరికి టోకన్ కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. క్యాంపులో స్పెషలిస్టులు కూడా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రాజక్టు ఆఫీసర్ సురేంద్రబాబు కూడా సర్వేలో పాల్గొని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ గోపి, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, విఒపిఆర్‌డి సిహెచ్ వి రమేష్‌బాబు, సెక్రటరీ ప్రవీణ, ఎఎన్ఎం వెంకటశేషమ్మ, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో అత్యవసర సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు16, ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా కమీషనర్ ఛాంబర్‌లో శనివారం సాయంత్రంఅత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వారు వర్చువల్‌గా పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాలు పెద్దవారికి వారు నివసించే ప్రాంతానికిదూరంగా ఉండకుండా పీహెచ్ ఓటర్లు ఓటు వేసుకొనే విధంగా రాంపులు, భవనాల మరమ్మత్తులు సదరు అసెంబ్లీ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించినప్పుడు వారికి కనిపించిన లోటుపాట్లను సరిదిద్దడానికి పొలిటికల్ పార్టీ వారితో చర్చించి ఇంటింటి సర్వేలో గుర్తించిన, నగరంలో ఉన్న 8 పోలింగ్ కేంద్రాలను మరమ్మత్తులు చేయుటకు తీర్మానించారు. అలాగే అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు. ఎలక్షన్ కమీషన్ వారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అదే విధంగా రేషనలైజేషన్ ప్రక్రియపై సూచనలు ఉంటే వెంటనే అందజేయాల్సిందిగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం కమీషనర్ ఆధ్వర్యంలో చక్కగా జరుగుతుందని ప్రశంసించారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ ప్రతినిధి సిరాజ్, షాన్వాజ్, రైతు సంఘం టీడీపీ పార్టీ ప్రతినిధి భువనేశ్వరి ప్రసాద్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.8.85లక్షలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 16, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా వ్మివారికి రూ.8,85,200లమేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.9,850లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.21,760లు, వివాహాల నిర్వహణ వలన రూ.4,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.43,150లు,వాహనపూజల వలన రూ.4,820లు, ప్రత్యేకదర్శనం రూ.2,04,900లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.800లు,రూముల అద్దెలు వలన రూ.33,170లు,కవర్లు అమ్మకం వలన రూ.9,900లు, అన్నదాన విరాళాలుగా రూ.3,46,840లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,05,360లు ఇతర విరాళాలుగా రూ.650లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తుల దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించగా,గుడ్లూరు సీఐ సుబ్బారావు, వలేటివారిపాలెం ఎస్సై మహే ంద్రనాయక్‌లు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**కొండాపురం, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** కొండాపురం మండలంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 60 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు కొండాపురం ఎస్ఐ షేక్ ఖాజావలి తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఎస్ఐ మాట్లాడారు. ఎర్రబల్లి నుండి కావలికి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో వెళ్లి రేషన్ బియ్యంతో వెళ్తున్న వాహనాన్ని ఆపి డ్రైవర్, గుమస్తాను అరెస్ట్ చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కొండబిట్రగుంటలో ఊంజల్ సేవ



**బిట్రగుంట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసాగా సంక్షేమ పథకాలు

**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త** మహిళలకు ఆర్ధిక భరోసాగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని, వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా రాష్ట్రంలో 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులముల లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నాల్గో విడతకు గాను ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రాష్ట్రంలోని 3,57,844 మందికి ఆర్థిక సహాయం కింద నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. వైఎస్సార్ కాపు నేస్తం నాల్గో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 3,57,844 మంది కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులముల లబ్దిదారులకు లబ్ది చేకూరేలా 536.766 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నుండి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌లతో కలిసి వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద జిల్లాలోని 6,919 మంది కాపు,



బలిజ, ఒంటరి, తెలగ కులాల లబ్దిదారులకు సంబంధించి 10.38 కోట్ల రూపాయల మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులముల లబ్ది దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నాల్గో విడతకు గాను రాష్ట్రంలోని 3,57,844 మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు వంతున ఆర్థిక సహాయం కింద నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా నందు 6,919 మంది లబ్దిదారులకు గాను, ఒక్కొక్కరికి రూ.15వేలు వంతున రూ.10.38 కోట్ల లబ్దిని వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ఆర్థిక తోడ్పాటు ద్వారా కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాల వారి యొక్క కుటుంబ ఆర్థిక పరిపుష్టికి దోహద పడటం, తద్వారా వారి జీవన విధానం మెరుగవుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాపు నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులముల లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.15వేల రూపాయలు ఆర్థిక సాయం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో 6,919 మంది లబ్దిదారులకు గాను ఒక్కొక్కరికి రూ.15వేలు వంతున రూ.10.38 కోట్ల లబ్దిని వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం వలన 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులముల కుటుంబాలు మరింతగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక తోడ్పాటును సద్వినియోగంచేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని జాయింట్ కలెక్టర్ కాపు నేస్తం లబ్దిదారులను కోరారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాత్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కే.వెంకట నారాయణ, ముదిరాజ్, జంగం కార్పొరేషన్ చైర్‌పర్సన్ కే.వెంకట నారాయణ ముదిరాజ్, జంగం కార్పొరేషన్ చైర్‌పర్సన్ వి.ప్రసన్న, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ ఎస్.కిషోర్ సింగ్, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సయ్యద్ ఆసిఫా, బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, జిల్లా బీసీవెల్ఫేర్ అధికారి వెంకటయ్య, వైఎస్సార్ కాపు నేస్తం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయండి

**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 42/2, 48/3 చిన్న బజార్-1, 2, 48/1, 48/2 కోటమిట్ట-1, 2 వార్డు సచివాలయాలను కమీషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్‌స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిష్టరు, స్పందన రిజిష్టర్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలును అన్ని సచివాలయాల్లో



ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య సదుపాయాలు అవసరమైన అందరికి చేరువయ్యేలా సచివాలయం, హెల్త్ సెక్రటరీ కృషి చేయాలని కమీషనర్ సూచించారు. అదే విధంగా సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని, సచివాలయాల కార్యదర్శులకు కమీషనర్ సూచించారు. ఎస్‌డీజీ సర్వే, భూ హక్కు సర్వే, ఏపీ సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు-నేడు పనుల పురోగతి, ఆస్తి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆమెనిటీస్ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు.

# కాలుష్య నివారణకు కృషి చేయాలి

**ముత్తుకూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త** కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ సంజయ్ కొత్త పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ కోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓజోన్ పొర రక్షణ కాలుష్య నివారణతోనే సాధ్యమన్నారు. అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షణ చేయాలన్నారు. పోర్ట్ కాలుష్య నివారణకు



అనేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ఓజోన్ పొరను పరిరక్షణ చేయకపోతే మానవాళి మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆయన తెలిపారు. భూమిపై జీవన విధానం బాగుండాలంటే ఓజోన్ పొర దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వినాయక చవితి వేడుకలను మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పోర్టు ఉద్యోగుల కార్మికులను మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. హెడ్‌ఆర్‌హెడ్ గణేష్‌శర్మ, సెక్యూరి డిజియం మనోహర్‌బాబు, రమేష్‌బాబు, వేణుగోపాల్‌రెడ్డి, రాంబాబు, శ్రీనివాసులు, వివిధ విభాగాల హెచ్వోడీలు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు దూరంగా ఉండి స్నేహపూర్వకంగా ఉండాలి

**కావలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** కళాశాలలో ర్యాగింగ్ లాంటి వాటికి దూరంగా వుండి విద్యార్థులందరు కలిసిమెలిసి స్నేహపూర్వకంగా వుండాలని కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ పిలుపునిచ్చారు. కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మండల న్యాయవిజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జూనియర్, సీనియర్ అనే వ్యత్యాసం వుండకుండా ఒకరికొకరు పోటీ పడి శ్రద్ధగా చదువుకోవాలని కోరారు. చదువుకుంటేనే భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఒక విద్యార్థి మరొక విద్యార్థిని అవహేళన చేయడం, మనసు గాయపర్చడం, హింసకు గురి చేయడం వంటివి చేయకూడదని అలాచేస్తే 1997 ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం కఠిన శిక్షలు వుంటాయని విద్యార్థులకు తెలిపారు. ఈ సదస్సులో న్యాయవాది, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో ఈవ్‌టీజింగ్,




ర్యాగింగ్‌లకు దూరంగా వుండి భవిష్యత్‌కు పునాది వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ అధికారి ఐ.మధుకర్, న్యాయవాధి అభిసాగర్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు,కార్మికుల హక్కుల సాధనకై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం

-అక్టోబర్ 3న రైతు కార్మికసంఘాల ఆధ్వర్యంలో బ్లాక్‌డే

-నవంబర్26 నుండి మూడు రోజుల పాటూ "మహా పడావ్"

-అఖిలభాతర భవననిర్మాణ కార్మికసంఘం జాతీయ అధ్యక్షురాలు హేమలత

**నెల్లూరు,సెప్టెంబరు16 ప్రభాతవార్త-విద్య** అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు రైతులు, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, హకు ్కల సాధనకై తమ తమ సంఘం ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఉద్యమించున్నామని అఖిలభాత భవన నిర్మాణకార్మిక సంఘం(సిడబ్లూ ్యఎఫ్ఐ) జాతీయ అధ్యక్షురాలు కె.హేమలత పేర్కొన్నారు. నగరంలోని స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మూడురోజులపాటూ జరగనున్న సిడబ్ల్యూఎఫ్ఐ జాతీయస్థాయి సమావేశంలో రెండవరోజైన శనివారం విలేకరుల సమావేశం నిర ్వహించారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడు రోజులపాటూ జరుగన్ను ఈ సమావేశాల్లో ఒకటిన్నర రోజు నిర్వాహణ వర్క్‌షాప్ చేపట్టడం జరిగిందన్నారు.

నేడు వర్కింగ్ కమిటి సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాలచరణను పూర్తిస్థాయిలో వెల్లడించనున్నామన్నారు. ముఖ్యంగా ఈ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు,




వారిని సంఘటితం చేయ్యాల్సిన అవసరం తదితర అంశాలపై చర్చించనున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యయంతో దేశంలోనూ, రాష్ట్రంలోనూ అనేక ప్రాజెక్టులు నార్మాణాలు జరుగుతున్నాయని, వీటిలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరి సంక్షేమం కోసం సెస్సును వసూల్లుచేసి వారికే ఖర్చు చేయ్యాల్సి ఉన్నా ప్రభుత్వాలు అధికారులు వాటిని పట్టించుకోవటం లేదని ఆరోపించారు. కే ంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ ్యతిరేఖ విధానాల ద్వారా అనేక రాష్ట్రాలో ్ల కార్మికులపై దాడులు జరుగుతున్నాయని, దీనిని భవిష్యత్‌లో సాగనివ్వబోమని హెచ్చరించారు. ఓపక్క నానాటికి పెరుగుతున్న ఖర్చులతో సాదారణ కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక హకు ్కల సాదనకోసం రైతుల పై జరుగుతున్న దాడులను ఖండిచేందుకు, డిల్లీలో రైతులు చేపట్టిన దీక్షల్లో కేంద్ర మంత్రి కుమారుడు చేసిన ఆఘాయిత్యానికి నిరసనగా అక్టోబర్ 3న దేశవ్యాప్తంగా బ్లాక్‌డే ను చేపట్టనున్నామన్నారు. అలాగే హకు ్కల సాదన,సంక్షమ బోర్డు పునఃప్రారంబం కోసం దేశవా ్యప్తంగా మహా పడావ్ ను నవంబర్ 26నుండి మూడు రోజుల పాటూ నిర్వహించట జరుగుతుందన్నారు. ఈ ఆందోళల్లో ప్రజా సంఘాలను కూడా కలుపుకుని పోతామని స్పష్టంచేశారు.

ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు షేక్.చాన్‌బాషా, నాయకులు కేపీ పెంచలయ్య పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయునికి ఆత్మీయ సన్మానం

**వింజమూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రంతుల్లాకు శనివారం పాఠశాల ఉపాధ్యాయులు ఆత్మీయ సన్మానం చేశారు. నూతన ప్రధానోపాధ్యాయులు అంకినపల్లి లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో బదిలీ పై ప్రధానోపాధ్యాయుడిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో రంతుల్లా నిక్కచ్చిగా ఉంటూ విధులు నిర్వహించడం , విద్యార్థులకు మెరుగైన బోధననివ్వడం, ఉత్తమ ఫలితాలు సాధించడం ఆయన చేసిన కృషికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో బదిలీపై వెళుతున్న మరో ఉపాధ్యాయుడిని కూడా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నందవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

**మర్రిపాడు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:**



మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామంలోని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు తెలిపిన సమస్యలను ఆయా శాఖల అధికారులకు తెలిపి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ కొంతమంది ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదంటూ చెప్పుకుంటూ తిరుగుతున్నారని అభివృద్ధి అంటే సొంత అభివృద్ధి కాదని, ప్రతి గడపలో అభివృద్ధి జరగడమేనన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రనతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ఉద్దేశమన్నారు. ఎవరెన్ని పొత్తులు పెట్టుకున్నా మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నే ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఆసరా చెక్కులు పంపిణీ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నందవరంలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి వైఎస్ఆర్ ఆసరాకింద రెండుగ్రూపులకు మంజూరైన 5నగదు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన శ్రీమహాలక్ష్మి గ్రూపుకు 2.213లక్షలు, లక్ష్మీదేవి గ్రూపుకు 5.25లక్షలు నగదు మంజూరు కావడంతో ఆనగదు చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ , మర్రిపాడు తహసిల్దార్ సంజయ్‌సిన్హా, వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ జి.సుబ్బమ్మ, ఎంపిటిసి సభ్యులు ఎన్.ప్రసాద్ స్థానిక నాయకులు ఒ.కృష్ణారెడ్డి, ఖాదర్‌బాషా, మండలస్థాయి అధికారులు, మండల వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరికి ఆరోగ్య సేవలు అందించనున్న ముఖ్యమంత్రి

**వలేటివారిపాలెం సెప్టెంబరు 16, ప్రభాతవార్త :**



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా మండల ప్రజలందరికి ఆరోగ్యసేవలు అందించనున్నట్లు చుండి సర్పంచ్ ఇరపని సతీష్ అన్నారు. శనివారం ఎంపీడీవో రఫీక్ అహ్మద్ అధ్యక్షతన చుండిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఇందుకోసం అక్టోబరు 3వ తేదీ నుంచి 21వరకు వైద్య బృందం ఆయా గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఇరపని అంజయ్య, చౌడబోయిన యానాది, ఈవోఆర్డీ, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది గృహసారదులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగ కాగడాల ప్రదర్శన

**మనుబోలు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మనుబోలులో శనివారం సాయంత్రం మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అదినేత మాజీముఖ్యమంత్రి అరెస్ట్‌కు నిరసనగ కాగడాల ప్రదర్శన చేపట్టారు. స్థానిక అంబేత్కర్ బొమ్మ నుండి వై.ఎస్.ఆర్ జంక్షన్‌వరకు మైనపు వత్తులు, కాగడాలతో ర్యాలి చేశారు. చంద్రబాబునాయుడు జిందాబాబద్ తెలుగుదేశంపార్టీ వర్ధిల్లాలి సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగ నినాదాలిచ్చారు. మనుబోలు,, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఈప్రదర్శనలో పాల్గొన్నారు. ఈసందర్బంగ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతు సి.ఎం జగన్‌మో హన్‌రెడ్డి మూల్యం చెల్లించకోక తప్పదన్నారు. మచ్చలేని నాయకుడ్ని జైల్లోపెట్టి పెద్ద తప్పుచేశావని అన్నిదేశా లలో, వివిద నగరాలలో బాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం ఉదయం ముత్తుకూరు, టి.పి గూడూరు మండలాల నాయకులు రిలే దీక్షలుచేశారు. ముత్తుకూరు మండలం అద్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జు నయాదవ్, మనిరెడ్డి, కె మధు, సోమిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, తోటపల్లి గూడూరు పార్టీ అద్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాసులు, నెల్లిపూడి సుధాకర్, రఘుబాబు, ఏకొల్లు కోదండరామిరెడ్డి, వెంకటాచలం మండలాద్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, మనుబోలు మండలా ద్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, నూనె లక్ష్మయ్య, ఏలూరు కోదండరామిరెడ్డి, పి ఆంజనేయులు, పి దశరధ రామిరెడ్డి, పి రామచంద్రారెడ్డి, ఇనమడుగు వేణురెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, కలికి రమేష్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, మోమిడి ప్రసాద్, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, సాని వెంకటరమణయ్య, సర్వేపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలిన గారిజన నివాసంను పరిశీలించిన అధికారులు

**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త**



మండలం కోడూరు మేజర్ పంచాయతీలోని కొత్తకోడూరు రోడ్డు మార్గంలో గురువారం రాత్రి పూరి గుడిసెలో నివసిస్తున్న గిరిజన మహిళ చౌటూరు నరసమ్మ ఇల్లు పూర్తిగా కాలిపోయింది. నరసమ్మ తీవ్ర గాయాలతో ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుంది. నెల్లూరు ఐటీడీఏ శాఖ నుంచి శనివారం డవలప్‌మెంట్ ఆఫీసర్ వి.శ్రీనివాసులు, ఫీల్డ్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి స్థానికుల నుంచి ప్రమాద పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబీకుల వివరాలు సేకరించి తమ వంతు తమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందిజేస్తామని తెలిపారు. గుడిసె కాలిపోవడంతో అందులోని మొత్తం సామాను ఆధార్ కార్డు కాలిపోయినట్లు స్థానికులు అధికారులకు వివరించారు. ఈ పరిశీలనలో పంచాయతీ రెవెన్యూ కార్యదర్శి లక్ష్మయ్య, సచివాలయ డిజిటల్ సహాయకులు హరీష్, గిరిజన కుటుంబాల వారు ఉన్నారు.

## సుబ్రహ్మణ్యంగౌడ్‌ను పరామర్శించిన మంత్రి కాకాణి

**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు16, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం స్థానిక వైసీపీ నేత జిల్లా మార్కెటింగ్ కమిటీ సభ్యులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్‌ను పరామర్శించారు. ఇటీవల సుబ్రహ్మణ్యం సోదరుడు కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి కుమార్ చిత్రపటానికి నివాళులర్పించారు. సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను ఓదార్చారు. మన్నెంను పరామర్శించిన వారిలో విజయ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మన్నెం చిరంజీవి గౌడ్ తదితరులు ఉన్నారు.

## గాయపడిన మహిళకు 16 వేలు నగదు అందజేత

**కావలి రూరల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త**



కావలి పట్టణ ఉదయగిరి బ్రిడ్జిపైన రెండు రోజుల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన కావలి పట్టణం తుఫాన్‌నగర్‌కు చెందిన సయ్యద్ హబీమున్నిసాకు శనివారం స్థానిక సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సభ్యుల సహకారంతో 16 వేల రూపాయల నగదు, 50 కేజిల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఆమె రెండు నెలల క్రితమే భర్తను కోల్పోయిందన్నారు. ముగ్గురు ఆడ పిల్లలు వున్నారని బతుకుదెరువు కోసం పనికి వెళ్లి వచ్చే సమయంలో ఆటో తిరగబడి చేతికి బలమైన గాయాలై ఇంటికి పరిమితమైందన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆమెను గుర్తించి సంస్థ సభ్యులకు తెలియజేయగా వారు వెంటనే స్పందించి సహాయం చేయడం జరిగిందన్నారు. సంస్థ సభ్యులను అభినందించారు. బాధితురాలు హబీమున్నిసా మాట్లాడుతూ తన కుటుంబానికి అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తన భర్త చనిపోయినప్పుడు 8500 రూపాయలు అంత్యక్రియలకు ఇవ్వడమే కాకుండా తన ముగ్గురు ఆడపిల్లలను సంరక్షిస్తున్నారని తెలిపారు. ఈ రోజు ఈ విధంగా సహాయం చేసి నా బిడ్డలకు, నాకు మనోధైర్యాన్ని ఇచ్చారన్నారు. గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ హబీమున్నిసా పరిస్థితి తెలిసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలకు, సంస్థ శాశ్విత సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబు, మువ్వలదుర్గారావు, తదిత రులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరపై విద్యార్థులకు అవగాహన



ముత్తుకూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త శ్రీమతి ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు వై.గిరిజ, ఆనం రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సూచన మేరకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం జరుపుతారని తెలిపారు. పర్యావరణ విధ్వంసం, పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాలు వల్ల సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వల్ల భూమిపై నివసించే జీవ రాశులకు ప్రమాదమని తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తరువాత విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంఈవో మాధుసూధన్, హెచ్ఎం చల్లా శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దమ్మాయపాలెం ఉపసర్పంచ్‌గా మూగా రామయ్య



ముత్తుకూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త మండలంలోని దమ్మాయపాలెం పంచా యతీలో ఉపసర్పంచ్‌గా మూగా రామ య్యను పంచాయతీ వార్డు సభ్యుల సహ కారంతో ఉపసర్పంచ్‌గా ఎన్నుకోవడం జరి గిందని సన్నా రెడ్డి దయా కర్‌రెడ్డి, పాముల సీనయ్య అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద బదిలీపై వెళ్లిన ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్వేత సిందు బదిలీపై వెళ్లడంతో పాలకవర్గ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సన్నా రెడ్డి హారతి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉపసర్పంచ్‌గా ఉన్న మురళీకృష్ణ రాజీనాయా చేయడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీల నిమిత్తం మూగా రామయ్యకు రెండున్నర సంవత్సరంతోపాటు ఉపసర్పంచ్ తీర్మానించింది. అధికార పూర్వకంగా వెల్లడించాల్సి ఉందని వారు తెలిపారు. గ్రామస్తులు పూల మాలలు , శాలువాలతో అభినందించారు. అలాగే పంచాయతీ కార్యదర్శి శ్వేత సింధును కూడా ఘనంగా సన్మా నిం చారు. ఉపసర్పంచ్‌గా పదవిబాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణను, మాజీ ఉపసర్పంచ్‌ను సన్మానిం చారు. వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారుపంచాయతీ కార్యదర్శి రావుల వెంకటేశ్వర్లు, ఎస్‌దాని భాషా, ఎంపీటీసీ సభ్యులు కీర్తి, రామచంద్రారెడ్డి, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ముత్తుకూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త** పోషకాహారంతోనే తల్లిబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని ఎసిడిపిఓ రాజ్యలక్ష్మీ మండలంలోని పిడతాపోలూరులో మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్స్, క్యాలరీలు, విటమిన్లు, ఖనిజలవణాలు కలిగిన ఆహారం తీసుకునే విధంగా చూసుకోవాలన్నారు. 0-5 సంవత్సరాల పిల్లలకు బరువు, ఎత్తుతీ సు కోవాలన్నారు. బాలింతలు, గర్బవతులకు పోషకాహారం గురంచి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల, కార్యకర్తలు జ్యోతి, షహీదా, పోలమ్మ, నాగలక్ష్మీ, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అల్లాబక్షు

**నెల్లూరుటౌన్ సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



చంద్రబాబు నాయుడు వెంటనే విడుదలవ్వాలని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అల్లాబక్షు దర్గామిట్టలో ఉన్న బారాషాహిద్ శనివారం సా యంత్రం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అల్లాబక్షు మాట్లాడుతూ మైనార్టీ లంతా చంద్ర బాబుకు అండగా ఉంటామంటూ, 1000 పోస్టు కార్డులను రాజమండ్రి జైలుకు పంపారు. వైసీపీ ప్రభుత్వం కావాలనే కక్ష సాధింపు చర్యతో చంద్రబాబును జైలుకు పంపించిందని ఆయన ఆరోపించారు. ఈ చర్యను రాష్ట్రంలోని ప్రజాస్వామికవాదులతోపాటు ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తున్నారన్నారు. త్వరలోనే ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పనున్నారన్నారు. ఈ ప్రార్థనలో నాయకులు హయాత్‌బాబా, మౌలానా అబ్దుల్, అబ్దుల్‌అజీజ్, ఇలియాజ్, సత్తార్, అఫ్జల్ మీరామొహిద్దిన్, మునాఫ్, ఇమ్రాన్, శత్రజ్ కమాలుద్దీన్, షాహుల్, షాహిద్, రసూల్, నైలున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌ని విశ్వగురువుగా నిలపడం మోదీకే సాధ్యం



**నెల్లూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడంలో అన్నివిధాలా సఫలీకృతమైన దమ్మున్న నేత ప్రధాని నరేంద్రమోదీ అని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం నరేంద్రమోదీ జన్మదినాన్ని ముందస్తుగా నగరంలోని శ్రీచైతన్య మహిళా కళాశాలలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ భారతదేశాన్ని మోదీ అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. మోదీ ప్రధాని అయిన తరువాత దేశఖ్యాతి మరింత పెరిగిందని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో భారత ఓటర్లుగా మీరంతా నరేంద్రమోదీ నాయకత్వానికి బలం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరు నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు మదన్‌సాయిరెడ్డి, సాయికృష్ణ యువనాయకులు సాదా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని పార్టీలు కలిసినా సియం జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కొవడం అసాధ్యం

కావలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త బలవంతుడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కొవడం తెలుగుదేశం పార్టీ వల్ల కాదని, ఎన్ని పార్టీలు కలుపుకున్నా కూడా ఎదుర్కొవడం అసాధ్యమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 27వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ కలికి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వార్డు ఇన్‌చార్జ్ కలికి శ్రీనివాసులరెడ్డి, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థిక నేరగాడుగా నారా చంద్రబాబునాయుడు జైలులో ఖైదీగా వుంటే ప్యాకేజి స్టార్ పవన్‌కళ్యాణ్ కలిసి ప్యాకేజిని మాట్లాడుకుని టిడిపితో కలిసి పోటీ చేస్తామని అని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్‌కు ముఖ్యమంత్రి కావాలని లేదని చంద్రబాబుని కాపులకు అప్పజెప్పే పనిలో వున్నారని దుయ్యబట్టారు. అభంశుభం తెలియని విద్యార్థులను కూడా బలి చేస్తున్నారన్నారు. టిడిపి ఎట్టి పరిస్థితులలో స్వతంత్రంగా పోటీ చేసి సియం జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేదన్నారు. జనసేనతో తోక పార్టీలతో కలిస్తే ఏమైనా ఎదుర్కోగలమని ఒక భయం అయితే టిడిపిలో వుందన్నారు. అనంతరం వార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ వార్డులో ఎక్కువగా డాక్టర్లు వుండటంతో డాక్టర్లు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## రాబోయే ఎన్నికల్లో వైసీపీకి గుండు సున్నా ఖాయం

### చంద్రబాబునాయుడు పనైపోయిందనుకోవడం జగన్‌రెడ్డి భ్రమ
### టిడిపిని ఎవరూ అణగదొక్కలేరు
### చంద్రబాబునాయుడు అరెస్టుపై వైసీపీలోనూ వ్యతిరేకత
### 4వ రోజు నిరసన దీక్షలో ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** నారా చంద్రబాబునాయుడు అరెస్టు సరికాదంటూ వైసీపీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ విషయంలో జగన్ చర్యలను ఆ పార్టీ నేతలే బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం కూడా కొనసాగాయి. 4వ రోజు దీక్షలో లింగసముద్రం మండలానికి చెందిన పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబా బునాయుడు పార్టీలకతీతంగా మద్దతు ప్రకటిస్తున్నారని, ఎక్కడ చూసినా వివిధ వర్గాలప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్‌ను జైల్లో పెడితే టిడిపి భూస్థాపితం అవుతుందని జగన్‌రెడ్డి కలలు కంటున్నారని, అదంతా ఆయన భ్రమ అని అన్నారు. టిడిపిని అణగదొక్కడం ఎవరికి సాధ్యం కాదన్నారు. కందుకూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు గద్దల్లా మారి ఇసుక మట్టి దోచుకుంటు న్నారని, ఇదంతా స్థానిక శాసనసభ్యులు కనుసన్నల్లోనే జరుగుతోందని నాగేశ్వరరావు ఆరోపించారు. ఏడాది క్రితం ముఖ్యమంత్రి రామాయపట్నం వచ్చినప్పుడు రాళ్లపాడు ఎడమ కాలువ కోసం 27కోట్లు మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారని గుర్తుచేశారు. అవిగో నిధులు వచ్చేస్తున్నాయంటూ ఎమ్మెల్యే అనేకసార్లు ఊదరగొట్టారని, ఇంతకి నిధులు ఎటుపోయాయో సమాధానం చెప్పాలని నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. టిడిపి ప్రభుత్వంలో రెండుసార్లు రాళ్లపాడు ప్రాజెక్టు తెగిపోతే, వెంటనే రిపేరు చేయించి రైతులను ఆదుకున్నామని, వ్యవసాయ రంగం పట్ల తమ చిత్తశుద్ధి అలా ఉంటుందన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ ప్రభుత్వంలో ఏ గ్రామాన్ని వైసీపీ నేతలు అభివృద్ధి చేశారో చెప్పాలని నాగేశ్వరరావు సవాల్ విసిరారు. మా ప్రభుత్వంలో కట్టిన బిల్డింగులకు మీరు రంగులేసుకోవడం తప్ప మరేం సాధించారని ఆయన ప్రశ్నించారు. ప్రజలంతా చంద్రబాబు అరెస్టుతో రగిలిపోతున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి గుండుసున్నా మాత్రమే మిగులుతుందని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, విశ్వనాథపురం సర్పంచ్ బొలినేని నాగేశ్వర రావు , నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.నాయబ్‌రసూల్ ప్రసాద్, మాల్యాద్రి, రంగయ్య, నరస య్య, రామారావు, బ్రహ్మారెడ్డి, లక్ష్మీనరసింహం, వీరాస్వామి, సోంపల్లి మనోహర్, కొండయ్య, నారాయ ణ, మహేష్, సీనియర్ నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, రఫీ, నాదెళ్ల వెంకట సుబ్బారావు, నరేంద్ర, గోచిపాతల మోషే, పొడపాటి మహేష్, రెబ్బవరపు మాల్యాద్రి, నర్సింగరావు, వడ్డేళ్ల రవిచంద్ర, చుండూరి శ్రీను, సలాం పాల్గొన్నారు.

## మండల వైసీపీ అధ్యక్షుడి నియామకంపై హర్షం



**సైదాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త** వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులుగా మ న్నారపు రవికుమార్ యాదవ్‌ను నియమించి నందుకు మండల శ్రీకృష్ణ యాదవ సేవా సం ఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిలు మండల పార్టీ కన్వీనర్‌గా మన్నారపు రవికుమార్ యాదవ్‌ను నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. అధ్యక్షులు బొలిగర్ల పెంచలయ్య, కొండాపు మోహన్‌రావు, అనిల్‌కుమార్, శ్రీధర్, సుధీర్, శివకుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల వైసీపీ అధ్యక్షుడిగా మన్నారపు రవికుమార్



**సైదాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త** సైదాపురం మండలం వైసీపీ అధ్యక్షుడిగా మన్నారపు రవికుమార్ యాదవ్‌ను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. మండలంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తూ తనకు అప్పగించిన బాధ్యతలు పూర్తి స్తాయిలో నిర్వర్తిస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తను సమన్వయపరుస్తూ కృషి చేస్తానని తెలిపారు.

## రిలేనిరాహార దీక్షకు టీడీపీ నాయకులు సంఘీభావం



**సైదాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ చేస్తున్న రిలేనిరాహార దీక్షలో సైదాపురం మండల టీడీపీ నాయకులు శనివారం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, నాయకులు సుబ్రహ్మ ణ్యం రాజు, రమణయ్యానాయుడు, కృష్ణమ్మనాయుడు, రాజశేఖర్‌రాజు, దయాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికి ఇబ్బంది లేకుండా వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి



కావలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త ఎవరికి ఇబ్బందులు లేకుండా భక్తిశ్రద్దలతో వినాయక చవితి వేడుకలను ప్రజలు జరుపుకోవాలని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్, పలు రాజకీయ పార్టీలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శీనానాయక్ మాట్లాడారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు పోలీస్, మున్సిపల్ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. డిఎస్పీ వెంకట రమణ మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలనే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతంలో ఏ ఇతర ప్రార్ధనా మందిరాలు వుండకూడన్నారు. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. ప్రతి వినాయకుడి మండపం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాజకీయ ప్రసంగాలు, మద్యపానం, జూదం లాంటివి వుండకూడదన్నారు. మండపం వద్ద ఎవరో ఒకరు బాధ్యతగా వుండాలన్నారు. భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. విగ్రహాల ఎత్తు, ఎన్ని రోజులు విగ్రహాలు వుంచుతారో, నిమజ్జనం ఎప్పుడు చేసేది సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. రికార్డింగ్ డాన్సులు, డిజెలు నిషేధమన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్ మాట్లాడుతూ వినాయక విగ్రహం ఏర్పాటుకు మున్సిపాల్టీ అనుమతి తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు చెత్తను చెత్త బుట్టలో వేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు, టు టౌన్ సిఐ సుధాకర్, రూరల్ సిఐ రాజేష్, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు



**కావలి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** ప్లాస్టర్ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు పెట్టాలంటు దగదర్తి మండలం నారాయణపురంలోని ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు చీదిరాల చెన్నయ్య ర్యాలీ నిర్వహించారు. మట్టితో వున్న విగ్రహాలను పూజించి,ఆయుర్వేద వనమూలికలైన పూలు,ఆకులు నిమజ్జ నం లో కలపాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మట్టి వినాయకులనుప పంచిపె ట్టారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుల తమ్మల కల్పన, విద్యార్థులు, యువనాయకులు మోర్ల గోవర్ధన్, ఉప్పురామారావు, అట్ల బాలమస్తాన్, వేగూరు వెంకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో



**బిట్రగుంట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు సచివాలయ పరిధిలో గల ఎబికండ్రిక పంచాయతీలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఎన్యంలు, ఆశా వర్కర్లు, డాక్టర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప రీక్షలు నిర్వహించడాన్ని తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటిలో వారికి కావాల్సిన పరీక్షలు నిర్వహించడం, ఆరోగ్య క్యాంప్ నిర్వహించే తేదిని తెలియజేయాలని ఆయన ఆదేశించారు.

## పౌష్టికాహారం పరిపూర్ణ ఆరోగ్యం



**బుచ్చి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పాతకాశీపాళెం,అంగన్‌వాడీ సెంటర్‌లలో పౌష్టికాహార మాసోత్స వాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకుతల పౌష్టికాహార విశిష్టత గురించి తెలియజేశారు.ప్రతి తల్లి,గర భవతులు తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా గర్భవతులకు గుడ్లు,పాలు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనూషా,కవిత,ఎఎన్ంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మట్టితో చేసిన వినాయక విగ్రహాలను వాడాలి

**కావలి రూరల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** పర్యావరణాన్ని పరిరక్షించడం పౌరులుగా మనందరి బాధ్యత అని వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలు అలాగే రంగులురంగులుగా తీర్చిదిద్దేందుకు వాడే కెమికల్స్ వల్ల వాతావరణం ముఖ్యంగా భూమి, నీరు కాలుష్యమవుతాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం వుందని తెలిపారు. కావున ప్రజలు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

## వడ్డిపాలెం సెక్టార్‌లో పౌష్ఠిక ఆహార మాసత్సోవాలు



**కొడవలూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** పౌష్టికాహార మాసత్సోవాలలో భాగంగా శనివారం కొడవలూరు మండలం,కొత్తవంగల్లు గ్రామ పంచాయితిలోని, వడ్డిపాలెం సెక్టార్, అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ వి. పద్మావతి శనివారం పౌష్ఠిక ఆహార మాసత్సోవాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు తీసుకోవలసిన ఆహారంపై సూచనలు, సలహాలు, తగు జాగ్రత్తలు తెలిపారు. చిరుదాన్యాలు ప్రాముఖ్యత మరియు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకవిలువలు ఉండే ఆహారం తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా హెల్త్ చెకప్‌లు చేయడం జరిగింది.అంగన్వాడీ కార్యకర్తలు ఎం. పద్మావతి, వెంకటరమణమ్మ, పి. కామేశ్వరి, ఐ. విజయ, ఆశ వర్కర్ మరియు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో సాహో ఫౌండేషన్ ఏర్పాటు

**మర్రిపాడు, సెప్టెంబర్16,ప్రభాతవార్త:** తల్లి, తండ్రి , తల్లిదండ్రులు ఇద్దరు లేని విద్యార్థులకు సహాయం అందించాలనే సదుద్దేశంతో నిష్‌బిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత పడచల నాగేశ్వరరావ్ ఆధ్వర్యంలో సాహో ఫౌండేషన్ ను శనివారం మర్రిపాడులో అట్టహాసంగా ప్రారంభించారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావ్ మాట్లాడుతూ తాను చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంని జీవితంలో స్థిరపడ్డాడని , తనలాగా తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో తన తల్లి సుబ్బమ్మ ఆశయం మేరకు సాహో ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా తల్లి లేదా తండ్రి, మరియు తల్లిదండ్రులు ఇద్దరులేని విద్యార్థులకు వారి చదువు పూర్తయి జీవితంలో స్థిరపడే వరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ప్రనస్తుతం ఈ ఫౌండేషన్‌ను మర్రిపాడు మండల స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ సేవలను జిల్లా స్థాయికి విస్తరిస్తామన్నారు. మండల విద్యాశాఖాధికారి నజీర్‌బాషా మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థుల జీవితాల్లో వెలుగులునింపడం కోసం ఈ ఫౌండేషన్ ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఈఫౌండేషన్ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు మండలాధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఎంఇఒ 2 ధనలక్ష్మి, విశ్రాంత షార్ అసోసియేట్ డైరెక్టర్ సుబ్బారావు, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్ విశ్రాంత జోనల్ ఆఫీసర్ రమేష్, విశ్రాంత బిసి కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటస్వామి, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, విశ్రంత ప్రధానోపాశ్యాయురాలు ముక్కు ప్రమీల, మాజీ మండ లాధ్యక్షుడు కటారి రమణయ్య, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గంగవరపు శ్రీనివాసులునాయుడు, మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ హనుమంతరాజు , ఎపి మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ శ్రీనివాసులురెడ్డి, కస్తూరీభాగాంధీ బాలికల పాఠశాల ప్రిన్స్‌పాల్ లక్ష్మీదేవి , మండలంలోని పలు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మాధవరావ్, పద్మలత, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ అమర్నాధ్‌రెడ్డి, సాహో ఫౌండేషన్ సభ్యులు కలిశెట్టి రాజేంద్ర కుమార్, కరా ్యవుల రమణయ్య, గంగాధర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 16నెలలు జైల్లో ఉన్న జగన్ కి చంద్రబాబుపై ప్రతీకారమా



**కలిగిరి, శప్టెంబర్16, ప్రభాతవార్త;** 16నెలలు జైలలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఉన్న విజనున్న నాయకులు చంద్రబాబును అక్రమంగా అరెస్ట్‌చేసి ఆనందం పొందుతున్నారని తెలుగుదేశంపార్టీనాయకులు విమర్శించారు.టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు కలిగిరిలో 4వరోజురిలే నిఆహార ధీక్షల్లో పాల్గొన్నారు.నియోజకవర్గంలోని కొండాపురం మండలం టిడిపినాయకులు, కార్యకర్తలు, అనుబందసంఘాల నాయకులతో కలసి నిరాహార ధీక్షల్లో పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విజనున్న నాయకుని అరెస్ట్‌చేస్తే టిడిపి ఇబ్బందిపడుతుందని వైసిపి నాయకులు పగటి కలలు కంటున్నారని వారికలలు కల్లలుగా మారే రోజు ఎంతోదూరంలో లేదనే విషయం ఇప్పుడిప్పుడేతెలుస్తుందన్నారు. ఈరోజు ఒక్క చంద్రబాబునాయుడుని అరెస్ట్‌చేసినందువల్ల రాష్టం తోపాటు దేశాలలోఉన్న ప్రతి తెలుగువాడూ చంద్రబాబేకావాలనే కోరుతున్నారన్నారు. ఇది వైసిపి నాయకులే జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.ఇప్పటికైనా క్రమ అరెస్ట్‌ను ఆపకపోతే తెలుగుదేశం బాబువచ్చేవరకూ పోరా టాలు చేస్తుందన్నారు. కలిగిరి మండల టిడిపి కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి, బొల్లినేని వెంకట సుబ్బ య్య,కొండాపురం మండల పార్టీఅద్యక్షులు ఓంకార్,అనుబంద సంఘాలు, జనసేన, సిపియం, సిపిఐ నాయకుఉ పాల్గొన్నారు.

## ముందస్తు వినాయకచవితి వేడుకలు



**కోవూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న శ్రీరాఘవ ఆంగ్ల మాద్యమ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్దులు వినాయకుడు ,శివుడు,పార్వతి తదితర వేషాలు వేసి చేపట్టిన పలురూపకాలు ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారుతి కుమార్ మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్దులలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోనికి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్దులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులున్నారు.

## తరుణవాయిలో గడ్డివామి దగ్ధం

**సంగం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** సంగం మండలం తరుణవాయి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలి ట్రాక్టర్‌లోఉన్న గడ్డి మొత్తం దగ్దమై పోయింది.మంజులా అనే రైతు గడ్డి మొత్తం ఈ సంఘటనలో తగలబడిపోయింది. సుమారు 25 వేల రూపాయాలు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పి వేశారు.

## ఘనంగా ఓజోన్ పరిరక్షణా దినోత్సవం



**కోవూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి ఆద్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్దులతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఓజోన్ ఆకారంలో విద్యార్దులు చేపట్టిన పలు రూపకాలు అందర్ని ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులున్నారు.

## ఎమ్మెస్సార్‌లో ముగిసిన సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ




**కావలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సాఆర్ డిగ్రీ కళాశాల ఫైనలియర్ విద్యార్థినులకు ఆరు రోజులుగా సాఫ్ట్ స్కిల్స్‌పై ఇస్తున్న శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో మహీంద్రా ఫ్రైడ్ క్లాస్ రూమ్ వారి సహకారంతో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ట్రైనర్ గణేష్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి మాట్లాడుతూ వివిధ ఉద్యోగాలకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్‌ను విద్యార్థినులకు అందిస్తున్నామన్నారు. చదువుతో పాటు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వడమే కాకుండా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కళాశాలలో నిర్వహింపజేసి ఉద్యోగాలను కూడా కల్పిస్తున్నామన్నారు. ఆరు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకున్నారన్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా ఎంతో మంది ఉపాధి అవకాశాలు పొందే విధంగా శిక్షణ ఇచ్చిన ట్రైనర్ గణేష్ మా కళాశాల విద్యార్థినులకు కూడా శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని తెలిపారు. ఏపిఐటిఏ డిస్ట్రిక్ట్ మేనేజర్ అనిల్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షపై శిక్షణ



**అల్లూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** అల్లూరు ఎంపిడివో కార్యాలయంలో వాలంటీర్లకు శనివారం మండల స్థాయిలో ఎంఎల్‌వోచే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లకు జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం, ఎఎన్‌యంలతో కలిసి సర్వే చేయడం తదితర వాటిపై శిక్షణా కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, పవన్‌కుమార్‌రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మోపూరు శ్రీ చైతన్య స్కూలులో ముందస్తు వినాయక చవితి వేడుకలు



**అల్లూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మోపూరు శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం హైస్కూలులో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వినాయక చవితి ముందస్తు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాంప్రదాయ నృత్యాలు, వినాయకుడి వేషదారణలు, ఉట్టి కొట్టడం, ప్రార్దనా గీతాలు ఆలపించారు. ప్రతి ఒక్కరు పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలను పూజించి వినాయక చవితిని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె.శివకుమార్, డైరెక్టర్ ఖాజారంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్



**కావలి రూరల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో శనివారం స్నోవాస్‌యాస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ కంపెనీ యువతీ, యువకులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. ఈ ప్లేస్‌మెంట్స్‌లో డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు 137 మంది పాల్గొన్నారు. వీరిలో 21 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడం వల్ల ఇంతటి విజయం సాధించగలిగామన్నారు. కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులకు ఉపాధి కల్పించడం మా వంతు బాధ్యతగా తీసుకున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.రావు, యం.రజనీకాంత్, కంపెనీ హెచ్ఆర్ ఎన్.శివకిషోర్, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఎ.మహేష్, జి.పెంచలయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.వి.సాయితేజ, సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## గణేష్ విగ్రహాల ప్రతిష్టకు పోలీసుల అనుమతి తప్పనిసరి



**చేజర్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** చేజర్ల మండలం వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాల ప్రతిష్టకు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి అని చేజర్ల ఎస్ఐ మరిడి నాయుడు తెలిపారు. చేజర్ల మండలంలో 26గ్రామ పంచాయతీల్లో ఎక్కడైనా వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించుకొని ఉత్సవాలు జరుపుకోవాలంటే పోలీసు శాఖ నుండి మైక్‌సెట్ అనుమతి తీసుకోవాలన్నారు. విద్యుత్‌దీపాలంకరణకు విద్యుత్‌శాఖ అధికారుల ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతలు లేకుండా అక్రమ విద్యుత్‌ను ఉపయోగిస్తే చర్యలు తప్పవన్నారు. విగ్రహ కమిటీ సభ్యులు ఈ ఉత్సవాల్లో భాగంగా శబ్ద కాలుష్యం రాత్రివేళల్లో అధిక శబ్దంతో కూడిన వాయిద్యాల ఉపయోగం ప్రజా జీవనం లో భంగం కలిలగిస్తే ఆకమిటీ సభ్యులు బాధ్యత వహిస్తారన్నారు. సమస్యలువస్తాయనుకున్న పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్ళడం చేయరాదన్నారు. మట్టి విగ్రహాలతో వినాయక చవితి ఉత్సవాలు చేస్తే కాలుష్య రహితంగా ఉంటుందన్నారు. ఉత్సవాల ఉట్టి కార్యక్రమాల్లో అల్లర్లు చేయడం, రెచ్చగొట్టేట్లు మైకుల్లో మాట్లాడడం వంటివి నిషేధమన్నారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు , విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తే విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా ఏ గ్రామంలోనైనా నిబంధనలు ఉల్లంఘించి విగ్రహ ప్రతిష్టలు, ఉత్సవాలు చేసినట్లు తెలిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నల్లారెడ్డిపల్లిలో పశువిజ్ఞానబడి



**వింజమూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలోని నల్లారెడ్డిపల్లిలో తమిదపాడు పశువైద్య కేంద్రం ఆధ ్వర్యంలో పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. చాకలికొండ పశువై ద్యాధికారి డాక్టర్ కొమ్మికోటేశ్వరరావ్ పశుపోషణలో తీసుకోవాల్సిన సూచనలు, సలహాలను ముందస్తుగా పశువులకు వచ్చే వ్యాధులను గుర్తించడం, నివారణా టీకాలను అందించారు. అత్యవసర పశు వైద్యం నిమిత్తం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1962 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. అనంతరం జీవాలకు నట్టల నివారణా మందు తాగించారు. పశువులకు పొదుగువాపు జబ్బు నివారణకు టీకాలు వేశారు. పశువైద్యసహాయకులు కృష్ణ, సిబ్బంది హజరత్తయ్య, భార్గవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపికలు

**వింజమూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ క్రీడాకారు ల ఎంపికలో భాగంగా వరుసగా మూడవరోజు అండర్-14, అండర్ - 17 బాలబాలికలకు యోగా, షటిల్, బాడ్మింటన్ , ఖోఖో, టెన్నికాయిట్, క్రీడల్లో చక్కని ప్రతిభకనపరచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపికచేశారు. ఎంపిక కాబడిన మండలంలోని వివిధ పాఠశాలల జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాలు వింజమూరు, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఊటుకూరు, శ్రీనేతాజీ వికాస్ ఉన్నత పాఠశాల చాకలికొండ రాధాకృష్ణ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు త్వరలో ఉదయగిరి నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో వింజమూరు మండలం తరపున పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.ప్రభాకర్‌రెడ్డి , వెలుగోటి కృష్ణ, ఆర్.అంజయ్య, ఎం.తిరుపాలురెడ్డి, రజనీవిలాసిని, సుమలత, మాచర్ల తెలిపారు.

## మండల వైసిపి కన్వీనర్‌గా రేవనూరి



**వింజమూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** వింజమూరు మండల అధి కార వైసిపి మండల కన్వీనర్‌గా రెండవసారి కూడా యువనేత రేవ నూరు శ్రీనివాసులురెడ్డిని నియమించినట్లు పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. మండలంలోని వైసిపి నేతలు, కార్యకర్తలతో ఎంతో సఖ్యతతో మెలుగుతూ చురుకైన రేవనూరు శ్రీని వాసులు రెడ్డి గత ఏడాది కాలంగా పార్టీ సంక్షేమ పథకాలను స్థానిక నేతలతో కలసి గ్రామస్థాయిలో కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్ళ డంలో రేవనూరి సఫలీకృతుడయ్యాడు. ప్రతి ప్రభుత్వ కార్యక్ర మాల్లో అధికారులు, నేతలతో కలసి సమన్వయంతో ముందుకు అడుగులు వేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ పెద్దల ఆశీస్సులు, సంపూర్ణ సహకారాలకు నోచుకున్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి వైఎస జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకుంటూ పార్టీ పురోభివృద్ధి దిశగా పయనిస్తూ ప్రభుత్వం విధివిధానాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్న సమర్ధవంతమైన యువనేతగా రేవనూరు రాణిస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ప్రక్రియకు పటిష్ట ప్రణాళికతో మండలంలో పార్టీ కార్యక్రమాలకు తేజస్సును నింపారు. శ్రీని వాసులురెడ్డి సేవలు రానున్న ఎన్నికల సమయంలో అవసరమని భావించిన నేతలు ఆయన్ను మళ్ళీ కన్వీన ర్‌గా నియమించారు. తనపై పార్టీ పెద్దలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజా సేవలో ఉంటానని రేవనూరు తెలిపారు. తనకు మలివిడత కన్వీనర్ అవకాశం కల్పించిన వైసిపి సీనియర్ నాయ కులు, పార్టీ పెద్దలు, మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, వింజమూరు మండల వైసిపి ప్రజాప్రతినిధులకు రేవనూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కోవూరులో దోమల ఫాగింగ్



**కందుకూరు సెప్టెంబరు 16, ప్రభాతవార్త** మండలంలోని కోవూరు గ్రామంలో సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో శనివారం దోమల ని వారణ చర్యలు చేపట్టారు. సర్పంచ్ మాట్లా డుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. వ్యర్దపదార్దాలుకు, మురుగునీటికి దూరంగా ఉండాలన్నారు. లేనిపక్షంలో సీజనల్ వ్యాధుల వలన ఎదురయ్యే అనర్దాలను, ఆరోగ్యసమస్యలను మాధవరావు వివరించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్‌తోపాటు పలువురు ఉన్నారు.

## పర్యావరణాన్ని కాపాడండి

## మట్టి విగ్రహాలను పెట్టండి : కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పెట్టాలని పర్యావరణాన్ని కాపాడాలని నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 18 వ తేది జరగనున్న వినాయకచవితిని పురస్కరించుకొని ఆయన నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ , కెమికల్స్ విగ్రహాల వల్ల నీరు కలుషితమౌతుందని అన్నారు. అలాగే ఆనీరు పొలాలకు వెళ్లినందువల్ల పొలాలు కూడా నిస్సారవంతమౌతాయని చెప్పారు. ప్రజలందరు మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు ఆయన వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాన్స్‌కో సబ్‌డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి అభినందనీయం



**కోవూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** కోవూరులో ట్రాన్స్‌కోసబ్‌డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన కృషి పట్టుదల కారణంగా శనివారం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని ట్రాన్స్‌కో కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌కో సబ్ డివిజన్‌కు పూజా కార్యక్రమాలు చేపట్టి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విజయ్‌కుమార్‌రెడ్డి బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతు ఈ సబ్‌డివిజన్ ఏర్పాటు అయినందువలన అటు రైతులకు ఇటు విద్యుత్ వినియోగదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి సబ్‌డివిజన్ ఏర్పాటుకు కృషి చేసిన కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో కోవూరు ఎఎంసి ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుపాడు సొసైటీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు నరసింహులురెడ్డి, మాజీ సిడిసి ఛైర్మన్ సుబ్బారెడ్డి లు ప్రసంగించారు. అనంతరం నూతనంగా ట్రాన్స్‌కో ఇఇగా బాద్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌రెడ్డిని ప్రజా ప్రతినిదులు ట్రాన్స్‌కో అధికారులు శాలువాల బొక్కేతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కోవూరు ట్రాన్స్‌కో సబ్‌డివిజన్ పరిధిలోని 5 మండాలలకు సంబందిచిని డిఇలు, ఏఇలు, ట్రాన్స్‌కో సిబ్బంది ఉన్నారు.

## చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడు



**కోవూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీకి ప్రజలలో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసు బనాయించి జైలులో పెట్టిందని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజానిక పూర్తి స్దాయిలో గమనిస్తున్నారని ఇటువంటి తప్పుడు కేసులు నిలబడవని కోవూరు టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరులోని గ్రామదేవత నాగవరప్పమ్మ దేవస్దానంలో శనివారం చంద్రబాబు నాయుడు క్షేమంగా తిరిగిరావాలని కోరుతు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్కిల్ దవలప్‌మెంట్‌లో ఎటువంటి అవకతవకలు జరగకపోయినా లేనిపోనివి సృష్టించి చంద్రబాబు నాయుడ్ని కేసులు పెట్టి జైలుకు పంపారని అన్నారు. పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి తప్పుడు విధానలపై సైకో ముఖ్యమంత్రి దృష్టిపెట్టారని అన్నారు. జనసేన, టిడిపి పార్టీ రానున్న ఎన్నికలలో విజయడంకా మోగిస్తారని పేర్కున్నారు. ఎవరు ఎన్ని చేసినా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని దీమా వ్యక్తం చేశారు. ఆలయంలో అమ్మవారికి సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నేతలు మల్లారెడ్డి, బాలరవి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, నాటకరాణి వెంకట్, మస్తాన్, సాదిక్, విజయ్‌బాబు, బాస్కర్‌రెడ్డిలున్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఆల్యుమేట్



**బిట్రగుంట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆల్యుమేట్ 2023ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు 95 మంది విచ్చేసి వారి విలువైన సమాచారాన్ని జూనియర్ విద్యార్థులతో పంచుకోవడం జరిగిందన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, అమెరికా వంటి దేశాలలో ఉన్నత స్థితి గురించి వివరించారు. జూనియర్ విద్యార్థుల కోసం నాలెడ్జ్ అవార్‌నెస్, ట్రైనింగ్ డెవలప్‌మెంట్ సౌకర్యాలను వివరించారు. ఆల్యూమేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.మాల్యాద్రిరెడ్డి, ఆఫీస్ బేరర్స్ అశోక్‌రెడ్డి, ధీరజ్‌సింగ్, సౌమ్యరత్నం, హరికృష్ణ, కళాశాల ఎవో ఆర్.వి.రమణారెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ప్రదర్శన




**నెల్లూరు సెప్టెంబర్ 16,ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. ఈ నిరసన వీఆర్సీ కూడలి నుండి మొదలై గాంధీబొమ్మ సెంటర్ వరకు సాగింది. జగన్‌కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు టీడీపీ శ్రేణులు ముందుకుసాగారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించడంతో ఆయనకు రాష్ట్రవ్యాప్తంగానే కాక దేశవ్యాప్తంగా చంద్రబాబుకు ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు. త్వరలోనే తమ నాయకుడు విడుదల అవుతాడని నారాయణ ఆశాభావాన్ని వ్యక్తంచేశాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంట్‌కి సంబంధించిన సంస్థ ఛైర్మన్ స్కిల్ డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతి జరగలేదని వెల్లడించారని, అందుకు సంబంధించిన వివరాలను ఇవ్వడం జరిగిందన్నారు. జగన్ కావాలనే కక్ష పూరితంగా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయించాడని నారాయణ ఆరోపించారు. మాజీమంత్రి తాళ్ళపాక రమేష్‌రెడ్డి, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు ముప్పాళ్ళ విజేతరెడ్డి, మామిడాల మధు, రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్‌బాబా, కాకర్ల తిరుమలనాయుడు, కరిముల్లా, తాళ్లపాక అనూరాధ, అంచూరు శ్రీనివాసులునాయుడు, మొయినుద్దీన్, కువ్వారపు బాలాజీ, కొమారి విజయ, కప్పిర రేవతి, కప్పిర శ్రీనివాసులు, హరిబాబు, నన్నేసాహెబ్, ఖాదర్‌బాష, అస్లాం, అంచూరు జానకి, కమ్మ కళ్యాణి, కొల్లూరి విజయ, కె ప్రవీణ్, పొత్తూరి శైలజ, మంగమ్మ, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు ప్రజలు ఎంతో బాధపడుతున్నారు



**కావలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు యావత్ రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ ప్రజలు ఎంతో బాధపడుతున్నారని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో అల్లూరు మండల నాయకులతో కలిసి నాల్గవ రోజు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఎంతో అనుభవం వుండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించిన ఆయనను 74 సంవత్సరాలు వయసు అని కూడా చూడకుండా అక్రమంగా అరెస్ట్ చేయడంతో ప్రజలు ఎంతో బాధపడుతున్నారన్నారు. సియం జగన్మోహన్‌రెడ్డికి నాలుగున్నర సంవత్సరంలో కనిపించని చంద్రబాబు అవినీతి ఇప్పుడు ఏ విధంగా కనిపించిందని ప్రశ్నించారు. ఇది కక్ష సాధింపు మాత్రమేనన్నారు. జగన్మోహన్‌రెడ్డి తల్లిని పక్కన పెట్టాడన్నారు. జగన్‌రెడ్డి జైలు జీవితం అనుభవిస్తుంటే మీ చెల్లి నీకు కొండంత అండగా వుంటే ఆమెను కూడా దూరం చేశాడన్నారు. జగన్‌రెడ్డి ఎవరినైనా ప్రజలనైనా వాడుకొని వదిలిపెట్టే మనస్తత్వం అని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రమన్నారు. రానున్న రోజుల్లో తప్పకుండా అనుభవిస్తాడని హెచ్చరికలు చేశారు. ఈ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసిన ఎంతో అనుభవం వున్న చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడం సునకానందం పొందుతున్నారని దుయ్యబట్టారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని వైసిపి నాయకులు, కార్యకర్తలు జైలులో ఊసలు లెక్కపెట్టడం ఖాయమని హెచ్చరించారు. దీక్ష అనంతరం కచ్చేరిమిట్టలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్లు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, మొగిలి కల్లయ్య, ఏగూరి చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, గుత్తికొండ కిషోర్‌బాబు, తటవర్తి వాసు, మంచాల ప్రసాద్, ఉప్పాల వెంకట్రావు, ఉప్పాల శ్రీనివాసులు, అల్లూరు మండల టిడిపి నాయకులు బీద గిరిధర్, ఆప్‌కాబ్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, అల్లూరు నగర పంచాయతీ టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణ చైతన్య, ఎ.రమణయ్య, అల్లూరు రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసులురెడ్డి, అంబటి రాజేంద్ర, జిల్లా మహిళా కమిటీ సభ్యులు టి.అనూరాధ, అల్లూరు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా వెయ్యికిపైగా గుండె ఆపరేషన్లు



**నెల్లూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** గడచిన మూడేళ్ళలో మెడికవర్ హాస్పిటల్స్‌లో వెయ్యికి పైగా గుండె ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆ ఆసుపత్రి కార్డియాక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్వర్‌రావు మాట్లాడుతూ యాజమాన్యం సహకారం, వారిచ్చిన ప్రోత్సాహంతోనే ఇన్ని శస్త్రచికిత్సలను విజయవంతంగా చేయగలిగామన్నారు. మెడికవర్ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి బైపాస్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసిన లోకేశ్వరరావుని ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు. డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ జయరాంలను అభినందించారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వెయ్యి ఆపరేషన్లను చేసిన వైద్య సిబ్బందిని ప్రశంసించి, అందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్‌రెడ్డి, క్యాన్సర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందురెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకు అండగా నిలుద్దాం



**నెల్లూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని విడుదల చేసేందుకు నిరంతరం జిల్లావ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు, సంతకాల సేకరణ, ప్రార్ధనలు, పూజలు, మహిళల ఆశాజ్యోతి లాంటి కార్యక్రమాలను కొనసాగించి ఆయనకి అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నారాయణ మెడికల్ కళాశాలలోని నారాయణ క్యాంపు కార్యాలయంలో డివిజను అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, కాకర్ల తిరుమలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించిన డీఎంహెచ్ఓ



**నెల్లూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త- వైద్యం** నగరంలోని సంతపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రాంగణంలోఉన్న జిల్లా క్షయ నివారణ కార్యాలయంలో డీఎంహెచ్ఓ పెంచలయ్య, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖా దరవల్లిలు 43మంది క్షయవ్యాది గ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందచేశారు. డీఎంహెచ్ఓ పెంచలయ్య మాట్లాడుతూ 43ఫుట్ బాస్కెట్స్ కనెక్ట్ ఆంధ్ర ద్వారా స్టేట్ నుంచి వచ్చాయన్నారు. ప్రతి టీబీ రోగికి టీడీఇ మందులతోపాటు ఈ ఫుట్ బాస్కెట్స్ తీసుకోవడం వలన వారిలో ఇమ్యూనిటీ పెరుగుతుందన్నారు. జిల్లా టీబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** ఇంజనీరింగ్ విద్యార్దులు మారుతున్న కాలానికి అణగుణంగా నూతన సాంకేతిక పద్దతులపై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్ద సాంకేతిక శిక్షకులు సిహెచ్ గోపిరాజు తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్ద సహకారంతో నిర్వహిస్తున్న టెక్నికల్ సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్బంగా కళాశాల ఫ్రిన్సిఫల్ డాక్టర్ కె సందీప్‌కుమార్ మాట్లాడుతు కంప్యూటర్ శాస్త్ర సాంకేతికలో క్లవుడ్ కంప్యూటరింగ్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. కళాశాలలో నెలకొల్పుతున్న ఉన్నత సాంకేతిక విద్యా ప్రమాణాలలో భాగంగా ఇటువంటి సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్దులు ఇటువంటి సదస్సులను పూర్తి స్దాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిఎస్ఇ విభాగాదిపతి గాయిత్రి ,ఐఐసిసి విభాగాదిపతి డాక్టర్ చక్రపాణి సమన్వయకర్త ఎన్ శ్రీనివాసులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 6లక్షల చెక్కు పంపిణీ



**ఆత్మకూరు, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఓ బాధితునికి మంజూరైన 6లక్షల రూపాయల చెక్కును శనివారం బ్రాహ్మణపల్లిలో మేపాటి నివాసంలో అందజేశారు. ఆత్మకూరు మండలం బోయిలచిరువెళ్ళ గ్రామానికి చెందిన రావూరు ఆదిరెడ్డి అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో తనకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికసహాయం అందించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి మండల నాయకులతో కలసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి 6లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఆచెక్కును శనివారం బాధితునికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి ఇంటికి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఇటీవల ప్రారంభించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వర్తించని ఇలాంటి బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అందచేస్తూ వారిని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసిన సిఎం వైఎస్‌జగోన్మహన్‌రెడ్డికి, మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి బాధితుడు రావూరు ఆదిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైకాపా



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఏఎస్‌పేట మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ ఎదురుగా శిబిరాన్ని ఏర్పాటు చేసి దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రాంనారాయణరెడ్డి హాజరయ్యారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగానే చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ చేసిందని ఉమ్మడి రాష్ట్రంలో 14సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పనిచేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయాలనుకుంటే గవర్నర్ అనుమతి తీసుకోవాలని అవన్నీ లేకుండా మూర్ఖత్వంతో ముఖ్యమంత్రికి అనుకూలంగా వ్యవహరిస్తున్న సిబిసిఐడి కావాలని ఆకస్మికంగా తెల్లవారుజామున అక్రమ అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఓ న్యాయవాది అడ్డదిడ్డంగా వాదించి లేనిపోని అక్రమాలు అంటగడుతూ ప్రెస్‌మీట్ పెట్టి లేనిపోని వాఖ్యలు చేశారని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పరిపాలన ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఉందని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. అంతకుముందు ఆనం స్థానికంగా ఉన్న ఖాజా నాయబ్‌రసూల్ దర్గాలో చంద్రబాబు విడుదలకై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు అబ్బూరు రమేష్‌నాయుడు, నంది వివేకానందరెడ్డి, డాక్టర్ షేక్ ఖాజామియా, షేక్ అఫ్జల్ , ఎంబిటి బాబు, అల్లంపాటి కృష్ణారెడ్డి, పులిమి సుధాకర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు షేక్ అక్బర్‌బాషా , పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలైన్‌ను అతిక్రమిస్తున్నారు.. ప్రత్యేకదీక్ష విరమించండి



**జలదంకి, సెప్టంబర్16, ప్రభాతవార్త:** మాజీముఖ్యమంత్రి తెలుగుదేశపార్టీ అదినేత అక్రమఅరెస్ట్‌ను నిరసిస్తు జలదంకిలో గతమూడురోజులనుంచి ఆపార్టీ మండలశ్రేణులు రిలేనిరాహారదీక్షలు చేపడుతున్న దశలో శనివారం ఆశక్తికర సన్నివేశం అందరిని విస్తుపోయేలాచేసింది. రోజులాగే దీక్షకు ఉపక్రమించిన నేతల శిభిరం వద్దకు ఊహించనివిదంగ ఉదయగిరి నియోజకవర్గ పార్టీపరిశీలకుడు విశ్వరూప్‌హరికృష్ణ విచ్చేశాడు. తాననుతాను పరిచయంచేసుకొన్నాడు. అదినేత ప్రస్తుతం అత్యంత క్లిస్టపరిస్తితులలో వున్నాడు. అందకు మన పార్టీ ఇకలైను తీసుకుంది. దానికనుగుణంగ కలిగిరిలో దీక్షలు చేస్తున్నారు. మీరుప్రత్యేకంగ జలదంకిలో దీక్షకుదిగితే ఇన్‌చార్జ్ ఆదేశాలను దిక్కరించినట్టేకదా కావున వెంటనేవిరమించండని రిక్వెస్టు చేస్తూనే సుతిమెత్తంగ హెచ్చరికటైప్‌లో చెప్పాడు. దీంతో శిభిరంలో వున్న సీనియర్‌నేతలు తల్లపనేని పధునాయుడు కొల్లా రాధాకృష్ణలు ఒక్కసారిగ ఆగ్రులయ్యారు. చంద్రబాబునాయుడు అక్రమఅరెస్ట్ తమను కలచివేస్తుంది, ఫలితంగ దీక్షచేపట్టాము. అది అతిక్రమణ అవుతుందా అని ప్రశ్నించారు. మేము పార్టీపుట్టుకనుంచి వున్నాము. ఇన్‌చార్జ్‌రూపంలో వచ్చినవారు మమ్ములను చిన్నచూపుచూస్తుంటే చేతులు ముడుచుకు కూర్చోవాల మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని రామారావు ఏనాడు ఏవిషయంలో మాతో సంప్రదించలేదు. ఇదికరెక్టా అంటు సూటిగ వేలెత్తిచూపారు. దీంతో పరిస్తితి కొంతవుద్రిక్తంగ మారేక్రమంలో పరిశీలకుడే కాస్తవేనుకడుగు వేసిప్రయత్నంలో. సరేఎవరెవరు పాల్గొన్నారు వారి వివరాలైనా ఇవ్వండని కోరడంతో సరేఅంటు దీక్షలో వున్నవారి వివరాలతో కూడిన జాబిత ఇచ్చారు. దీంతోఆయన తిరుగుముఖం పట్టారు. నియోజకవర్గ భాద్యుడంటు శిబిరాన్ని సందర్శించడం ఈవిదంగ తమను నిరుత్సాహపరిచే ప్రయత్నంచేయడం తమను ఎంతగానో భాదించిందని కాకర్ల సురేష్ మద్దతు దారులు మండిపడడం కనిపించింది. ఇదిఏమలుపు తిరుగుతుందో ఎటు దారితీస్తుందో చూద్దామంటు వారు మాట్లాడుకోవడం గమనార్హం.

## ఎన్నికలు జరిగితె విజయం టీడీపీదే



**నెల్లూరు సెప్టెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జోస్యం చెప్పారు. శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గంటానాథం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుపై సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా చర్చపెట్టి గుసగుసల ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. 14ఏళ్ళు సీఎంగా ఏపీని అభివృద్ధి పథంలో నడిపి, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచస్థాయికి తీసుకువెళ్ళిన చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, అక్రమ కేసులు నమోదు చేయించినా కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ పరాజయం పాలవబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, దొడ్డపనేని రాజానాయుడు, చేజర్ల మహేష్, షేక్ చాన్‌బాషా, బి మురహరి, బి నరసింహగిరి, టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు మన్నెం పెంచలనాయుడు, సారంగం గున్నయ్య, కె సాయిబాబా, నెల్లూరు మురళినాయుడు, కనపర్తి గంగాధర్, మన్నేపల్లి రఘు, అల్లాబక్షు, కె చిరంజీవి, ఊరందూరు సురేంద్రబాబు, నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.